క్లుప్తంగా

రూ.10 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం



భూమిపూజ చేస్తున్న నాయకులు

గుర్ల: మండలంలోని గూడేం గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. సూర్యనారాయణ రాజు, నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన వంశీకృష్ణ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తన ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.10 లక్షలు విడుదల చేశారని తెలిపారు. ఈ నిధులతో గ్రామంలోని ఎస్సీ కాలనీ నుంచి ప్రధాన రహదారి వరకు సుమారు 200 మీటర్ల సీసీ రోడ్డు నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు. సర్పంచ్ ఎజ్జి పరుపు లక్ష్మణరావు, స్థానిక నేతలు తోట తిరుపతిరావు, వరదా ఈశ్వరరావు, రెడ్డి శ్రీను, వాసు, నాని, రవి తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న అమ్మవారు

బొండపల్లి: దేవుపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో ప్రధాన అర్చకులు దూసి శ్రీధర్ శర్మ గురువారం విశేష పూజలు నిర్వహించారు.అర్చకులు శర్మ అమ్మవారిని పుష్పాలు, గాజులతో ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభం

బొండపల్లి: నెలివాడలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్‌వెల్‌నెస్ కేంద్రం నూతన భవనాలను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య శుక్రవారం సాయంత్రం ప్రారంభించనున్నారని ఎంపీపీ చల్లా చలంనాయుడు, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, సంబంధిత సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

గజపతినగరం మండలంలో..

గజపతినగరం రూరల్: మండలంలోని లోగిశ, కెంగువ గ్రామాల్లో సచివాలయాల, రైతుభరోసా కేంద్రాల భవనాలను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య శుక్రవారం ప్రారంభించనున్నారని ఎంపీడీఓ కొవ్వాడ కిశోర్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.


సంఘాలన్నీ ఏ-గ్రేడ్‌లో ఉండాలి



మాట్లాడుతున్న వెలుగు ఏసీ బంగారమ్మ

గుర్ల: మండలంలోని డ్వాక్రా సంఘాలన్నీ ఏ-గ్రేడ్‌లో ఉండేలా చూడాలని వెలుగు ఏపీసీ బి.బంగారమ్మ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సీసీలు, వీఓఏలు, డ్వాక్రా మహిళలతో ఆమె గురువారం సమావేశం నిర్వహించారు. రుణాలు సకాలంలో చెల్లించడం వల్ల గ్రూపులన్నీ ఏ-గ్రేడ్‌లోకి వస్తాయన్నారు. రుణాల చెల్లింపులో డ్వాక్రా సంఘాల సభ్యులు అలసత్వం వహించకుండా చూడాలని వీఓఏలకు ఆదేశించారు. ఏపీఎం నారాయణరావు, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ బి.ఎస్.ఎన్.కె.పట్నాయక్

వేపాడ: మండలంలోని సోంపురం ఉన్నత పాఠశాలలో మన బడి నాడు-నేడు పథకంలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులను ఎంపీడీఓ బి.ఎస్.ఎన్.కె.పట్నాయక్ గురువారం పరిశీలించారు. అదనపు భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణం, టైల్స్, గ్రీన్ బోర్డులు ఏర్పాటు, రన్నింగ్ వాటర్, విద్యుత్ సంబంధిత పనులు పరిశీలించాక, ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గంట్యాడ: కొఠారుబిల్లి జంక్షన్‌లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ ప్రసన్నకుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో విద్యుత్ నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైతుల కోసమే మోడల్ మార్కెట్ యార్డు

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ
- రూ.2.5 కోట్లతో నిర్మించిన మార్కెట్ యార్డు ప్రారంభం



మోడల్ మార్కెట్‌యార్డును ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

చీపురుపల్లి: రైతుల కోసమే మోడల్ మార్కెట్ యార్డును నిర్మించామని, ఈ మార్కెట్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సూచించారు. చీపురుపల్లి-గరివిడి పట్టణాల మధ్య ఏడెకరాల ప్రభుత్వ స్థలంలో రూ.2.5 కోట్లతో నిర్మించిన మోడల్ మార్కెట్‌యార్డును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది వరకు చీపురుపల్లి పట్టణంలో మార్కెట్ యార్డు ఉండేదని, దీన్ని విస్తరించాలనే ఉద్దేశంతో చీపురుపల్లి-గరివిడి పట్టణాల కొత్త మార్కెట్‌యార్డుకు ప్రభుత్వ స్థలం కేటాయించామని చెప్పారు. చాలా వరకు పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయించనున్నామని తెలిపారు.

రూ.17.5 లక్షలతో డిజిటల్ లైబ్రరీ భవనానికి శంకుస్థాపన

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పాత లైబ్రరీ స్థానంలో డిజిటల్ లైబ్రరీ భవన నిర్మాణానికి మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి రూ.17.5 లక్షలు మంజూరు చేశామని, ఇంకా నిధులు అవసరమైతే మంజూరు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఆర్డీఓ ఎం.అప్పారావు, చీపురుపల్లి, గరివిడి, మెరకముడి దాం, గుర్ల ఎంపీపీలు ఇప్పిలి వెంకటనర్సమ్మ, మీసాల విజయలక్ష్మి, తాడ్డి కృష్ణవేణి, పొట్నూరు ప్రమీల, చీపురుపల్లి, గరివిడి, గుర్ల జెడ్పీటీసీలు వలిరెడ్డి శిరీష, వాకాడ శ్రీనివాసరావు, శీర అప్పలనాయుడు, డీసీ ఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్ధనరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల విశ్వేశ్వరరావు, తాడ్డి వేణు, పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో సంస్కరణలతో ఉత్తమ ఫలితాలు



పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు

- జగనన్న ఆణిముత్యాలకు సన్మానంలో ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజు



ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

శృంగవరపుకోట: ప్రభుత్వ విద్యావ్యవస్థలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సంస్కరణలతో సర్కారు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులకు దీటుగా పరీక్షల్లో సత్తా చాటుతున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఎస్.కోట ఎంఈఓ సత్యనారాయణ అధ్యక్షతన నియోజకవర్గస్థాయి 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమం గురువారం నిర్వహించారు. నియోజకవర్గంలో పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులు సింగంపల్లి జయశ్రీ(585) భోజంకి రవీంద్ర(583) దాకేటి మానస(580), ఉగ్గిన మనోజ్ఞసాయిశ్రీ (580), ఇంటర్మీడియట్‌లో అధిక మార్కులు సాధించిన రాజాన అనూష-968(ఎంపీసీ), ఎల్లపు అంకిత-977(బైపీసీ), షేక్ గౌస్య -972(హెచ్‌ఈసీ), ఎస్.బింధుయజుష్ష -972(ఎంఈసీ)లను సన్మానించారు. ఒక్కొక్కరికీ రూ.15 వేల చొప్పున నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా పాఠశాలలు, కళాశాలల హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్లను సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థులను మించి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారంటే ఇది నాలుగేళ్లలో సీఎం జగన్ తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమేనని చెప్పారు. నేడు సర్కారు బడులు, కళాశాలల్లో సీట్ల కోసం తల్లిదండ్రులు తమ సిఫార్సులకు వస్తున్నారని, సర్కారు విద్యాలయాలను సీఎం జగన్ ఆస్థాయికి తీసుకెళ్లారని అన్నారు.

విద్యారంగానికి పెద్దపీట

ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసి గ్లోబల్ స్థాయికి తగ్గట్టు సర్కారు బడులను తీర్చిదిద్దారన్నారు. నాణ్యమైన విద్యతో పాటు రోజుకో మెనూతో భోజనం పెడుతున్నారన్నారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు మాట్లాడుతూ సమాజానికి ఉత్తమ పౌరులను అందించే సత్తా ఉపాధ్యాయులకు మాత్రమే ఉంది. రాష్ట్ర ఫోక్‌అకాడమీ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల ఉపాధ్యక్షులు పినిశెట్టి వెంకటరమణ, ఉపసర్పంచ్ మోపాడ కుమార్, ఎంపీడీఓ శేషుబాబు, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎల్.కోట ఎంఈఓ కూర్మారావు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు శివప్రసాద్, రాజేంద్రప్రసాద్, భీమశంకరరావు, జయశ్రీ, ఫ్లోరెన్స్, ఈశ్వరరావు, జగన్నాథరావు, పాఠశాలల పేరెంట్స్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

విద్యారంగానికి అధిక ప్రాధాన్యం

- జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య



ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య



10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులతో ఎమ్మెల్యే

గజపతినగరం: విద్యారంగం అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని స్థానిక శాసనసభ్యుడు బొత్స అప్పలనరసయ్య అన్నారు.గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నియోజకవర్గస్థాయి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం గురువారం నిర్వహించారు. నియోజకవర్గం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో చదివి ఇంటర్మీడియట్, 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన 10 మంది విద్యార్థులను సన్మానించి, నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను, ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంలను సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దారని చెప్పారు. నాణ్యమైన విద్యాబోధనతో పాటు అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద తదితర పథకాల అమలు వల్ల సర్కారు పాఠశాలల్లో ప్రవేశాలకు విద్యార్థులు క్యూ కడుతున్నారని అన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెంచేందుకు, వారిని మరింత ప్రోత్సహించేందుకు ఉత్తమ ఫలితాలు సాధించిన వారిని జగనన్న ఆణిముత్యాలు పేరుతో సత్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గజపతినగరం ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, గజపతి నగరం, దత్తిరాజేరు, బొండపల్లి, గంట్యాడ మండలాల జెడ్పీటీసీలు గార తవుడు, రౌతు రాజేశ్వరి, రాపాక సూర్యప్రకాష్, వర్రి నరసింహమూర్తి, సీనియర్ నాయకులు మండల సురేష్, బెల్లాన త్రినాథరావు, రేగ సురేష్, కె.సుబ్రహ్మణ్యం తదితర నాలుగు మండలాల ఎంఈఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

108 ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక



సమావేశమైన 108 ఉద్యోగులు

చీపురుపల్లిరూరల్: చీపురుపల్లి డివిజన్ పరిధి 108 ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నికను చీపురుపల్లి లయన్స్‌క్లబ్‌లో గురువారం నిర్వహించారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా అల్లాడ సూర్యనారాయణ, అధ్యక్షుడిగా మజ్జి జయముని, ఉపాధ్యక్షులుగా మీసాల ఈశ్వరరావు, యల్లారావు, ప్రధాన కార్యదర్శిగా బేత రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం.శ్రీనివాస్, కోశాధికారిగా సీహెచ్.చక్రధర్ ఎన్నికయ్యారు.

జగనన్న విద్యాకానుక పంపిణీ



విద్యాకానుక అందజేస్తున్న సర్పంచ్ ప్రమీల

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను కొండపాలెం మేజర్ పంచాయతీ సర్పంచ్ పి.ప్రమీల గురువారం పంపిణీ చేశారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ వాండ్రంగి వెంకటేష్, హెచ్‌ఎం సుజాత, సంతోషిలక్ష్మి, అంగన్‌వాడీ కార్య కర్త రామలక్ష్మి,వైఎస్సార్‌సీపీ నాయకుడు పి.కుమార్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలజోలికి పోవద్దు



అవగాహన కల్పిస్తున్న ఎస్ఈబీ సిబ్బంది

కొత్తవలస: మాదక ద్రవ్యాలకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎన్‌ఫోర్స్‌మెంట్ సహాయ సూపరింటెండెంట్ డి.శైలజారాణి అన్నారు. అప్పన్నదొరపాలెంలో గురువారం పరివర్తన కార్యక్రమం నిర్వహించారు. పాత నేరస్తులు,అనుమానితుల ఇళ్లల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సారా తయారీ, విక్రయం రెండూ నేరమేనని చెప్పారు. సారా నిర్మూలనకు సహకరించాలని ప్రజలను కోరారు.ఎస్ఈబీ కొత్తవలస సీఐ సీహెచ్.రాజేశ్వరి,ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎన్.రాజేశ్వరి, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇంటిలిజెన్స్ సీఐ వి.వి.వి.శేకర్‌బాబు,ఎస్ఐలు పి.నరేంద్రకుమార్,మహ్మద్ ఇబ్రహీమ్ పాల్గొన్నారు.

డయల్ యువర్ డీఎం

శృంగవరపుకోట: స్థానిక ఆర్టీసీ డిపోలో గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించారు. డీఎం కె.రమేష్ ఫోన్‌లో ప్రయాణికుల సమస్యలను తెలుసుకున్నారు.ఎస్.కోట గజపతినగరం బస్సు సర్వీసును రిస్టోర్ చేయాలని ఇద్దరు ప్రయాణికులు కోరారు. గతంలో ఉన్న ఎస్.కోట బోడవరం సర్వీసును పునరుద్ధరించాలని, సోంపురం-ఆనందపురం రో డ్డు కొత్తగా వేసినందున వేపాడ మండలానికి ఒక్క సర్వీసు అయినా వేయాలని ఆవాల గోపాల కృష్ణ కోరారు. గతంలో ఎస్.కోట నుంచి నడిపిన అన కాపల్లి, దేవరాపల్లి, సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. డీపీటీఓ దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు.

అవకాశాలను సద్వినియోగించుకోవాలి

- మంత్రి బొత్స సత్యనారాయణ
- జాబ్ మేళాలో ఎంపికైన వారికి నియామక పత్రాల అందజేత



ఉద్యోగాలు సాధించిన వారికి నియామక పత్రాలు అందజేస్తున్న మంత్రి బొత్స

చీపురుపల్లి: నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం జాబ్‌మేళాలు నిర్వహిస్తోందని, వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. ఈనెల 9న చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్, ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. 19 పరిశ్రమలు ఇంటర్వ్యూలు నిర్వహించగా, పదో తరగతి నుంచి డీటెక్ వరకు చదువుకున్న 1,878 యువతీ, యువకులు హాజరయ్యారు. అందులో 683 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఎంపికైన వారికి బాలుర ఉన్నత పాఠశాల వేదికగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ నియామక పత్రాలు అందజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి హామీ



గడబవలసకు ద్విచక్రవాహనంపై గెడ్డ దాటి వెళుతున్న ఎమ్మెల్యే కడుబండి

వేపాడ: గిరిజన గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. మండలంలోని పెదకృష్ణరాజపురం పంచాయతీ కేంద్రంతో పాటు గిరిజన గడబవలస, రేగుమానుపాలెం, పి.కె.ఆర్.పురం, నూతికల్లాలు గ్రామాల్లో గురువారం'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్రవాహనంతో వాగులు, గెడ్డలు దాటి వెళ్లి గిరిజనంతో మమేకమయ్యారు. సంక్షేమ పథకాలను వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెదకృష్ణ రాజపురం నుంచి గడబవలస వెళ్లే రోడ్డు అభివృద్ధి, కల్వర్టు నిర్మాణానికి పంచాయతీరాజ్ నుంచి రూ.70 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా గడబవలసలో ఇంటింట కుళాయిల ఏర్పాటుకు రూ.30 లక్షలు, రేగుమానుపాలెంకు రూ.8.50 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. కొండగంగు బూడి పంచాయతీ సారావానిపాలెంకు వెళ్లే దారిలో గెడ్డపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని వైస్ ఎంపీపీ దాయిరి ముత్యాలమ్మకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, వైస్ ఎంపీపీలు దాయిరి ముత్యాలమ్మ, అడపా ఈశ్వరరావు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్, పి.కె.ఆర్.పురం సర్పంచ్ ముమ్మలూరి జగ్గుబాబు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, సర్పంచ్‌లు రామునాయుడు,వేమన నాయుడు, బంగారయ్య, వడ్లమాని శర్మ, ఎంపీటీసీ సత్యనారాయణ, నాయకులు బోజంకి శ్రీనివాసరావు, ముమ్మలూరి రామచంద్రుడు, ద్వారపూడి గంగునాయుడు, ఎస్.వి.రమణ, మురళీ, ఎం.వెంకటరావు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం



దత్తిరాజేరు: విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రాజేశ్వరి



గంట్యాడ: రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న జైహింద్‌కుమార్

దత్తిరాజేరు: రైతు సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పల నాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రం(ఆర్బీకే)లో ఏఓ అనురాధ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై వరి విత్తనాలు, ఉచి తంగా కంది విత్తనాలను గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సమృద్ధిగా వర్షా లు కురుస్తుండడంతో పంటలు బాగా పండుతున్నాయని, రైతు రాజులా బతుకుతున్నాడని అన్నారు. వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దన్నాన త్రినాథరావు, సచివాలయ కన్వీనర్ మజ్జి అప్పలనాయుడు పాల్గొన్నారు.

లక్కిడాంలో..

గంట్యాడ: రైతుభరోసా కేంద్రాల (ఆర్బీకే) ద్వారా గ్రామాల్లోనే రైతులకు ఎరువులు,విత్తనాలు,పురుగు మందులను ప్రభుత్వం అందిస్తోందని జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్ తెలిపారు. మండలంలోని లక్కిడాం ఆర్బీకేలో రైతులకు రాయితీపై వరి విత్తనాలను గురువారం పంపిణీ చేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు లచ్చి రెడ్డి కృష్ణ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు

కొత్తవలస: గ్రామాల్లో అర్హులందరికీ ఇళ్ల పట్టాలను అందజేయాలని, ఈ ప్రక్రియ 90 రోజుల్లో పూర్తి కావాలని అధికారులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ అధికారులతో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబుతో కలిసి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. 2019లో అప్పటి ప్రభుత్వం కొత్తవలస సమీపంలో 679 మందికి ఇంటి పట్టాలను అందజేసి స్థలం అప్పజెప్పలేదని, అప్పట్లో కొందరు కోర్టులో పిటిషన్ వేయగా పట్టాలన్నీ రద్దయ్యాయని రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. పట్టాలు పొందిన 679లో 560 మంది మాత్రమే అర్హులని విచారణలో తేలిందని అధికారులు చెప్పారు. ఎమ్మెల్యే స్పందిస్తూ అర్హులు 560 మంది ఇళ్లకు సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులు వెళ్లి వారితో ఇళ్ల పట్టాలకు దర ఖాస్తు చేయించాలని సూచించారు. వీరితో పాటు గ్రామా ల్లో ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే గుర్తించి వారితోనూ దరఖాస్తు చేయించాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ కోట అప్పారావు, ఎంపీపీ నీలంశెట్టి గోపె మ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, మండల జేసీఎస్ కన్వీనర్ బొంతల వెంకటరావు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలి

లక్కవరపుకోట: గ్రామాల్లో జగనన్న లేఅవుట్లతో పాటు సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయించాలని ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావు సూచించారు. సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ కార్యదర్శులతో గురువారం సమీ క్ష నిర్వహించారు.

శ్రీశ్రీకి ఘన నివాళి

శృంగవరపుకోట:

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాకవి శ్రీశ్రీ వర్ధంతిని ప్రిన్సిపాల్ సీహెచ్.కేశవరావు నేతృత్వంలో గురువారం నిర్వహించారు. శ్రీ శ్రీ చిత్రపటానికి అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో కొత్త ఒరవడి సృష్టించిన మహనీయుడు శ్రీశ్రీ అన్నారు. సామాజిక శ్రేయస్సే లక్ష్యంగా తన ప్రస్థానం కొనసాగించారని, అణగారిన వర్గాల జీవితాలను తన కవితా వస్తువుగా చేసుకుని అన్ని వర్గాల మన్ననలు అందుకున్న కవిరాజు శ్రీశ్రీ అన్నారు.



శ్రీశ్రీ రచనలపై ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ కేశవరావు

సంక్షిప్తంగా...

హెల్మెట్ తప్పనిసరి

బొండపల్లి: ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ ఎస్.రవి సూచించారు. మండల కేంద్రంలో జాతీయ రహదారి-26పై వాహనచోదకులకు గురువారం అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలను అంతా పాటించాలని అన్నారు. అండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతీ మహిళ, విద్యార్థి దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

కొత్తవలస/ గజపతినగరం: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వియ్యంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ సిబ్బందికి వేపాడ, ఎల్.కోట,కొత్తవలస మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, గజపతినగరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సిబ్బందికి ఆ ప్రాజెక్టు పరిధి అంగన్‌వాడీలు గురు వారం వినతిపత్రాలు అందజేశారు. కరెంటు బిల్లులను ప్రతీ నెల చెల్లించాలని, 2017 నుంచి టీఏ బకాయిలను బిల్లులు చెల్లించాలని, కొత్త రిజిస్టర్‌లు అందించాలని కోరారు. సీఐటీయూ నాయకులు గాడి అప్పారావు, జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి పాల్గొన్నారు.

గ్రామాల్లో 'ఫ్యామిలీ డాక్టర్'

జామి: మండలంలోని యాతపాలెం,చిల్లపాలెం గ్రామాల్లో అలమండ పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రావ్య ఆధ్వర్యంలో గురువారం'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముందుగా శిబిరాలు ఏర్పాటు చేసి ఓపీ(అవుట్ పేషెంట్) సేవలు అందించారు. అనంతరం గృహ, అంగన్‌వాడీకేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ప్రజలు, విద్యార్థులు, చిన్నారులకు వైద్య తనిఖీలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఎంఎల్‌హెచ్‌పీ కల్పన, ఏఎన్ఎం అనంతలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ అబద్ధం, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గేదెల రమణబాబు పాల్గొన్నారు.

నీట్‌లో జుహిత్‌కు 2,336 ర్యాంకు



గుర్ల: విజయనగరం పట్టణం బాబామెట్టకి చెందిన సీహెచ్.జుహిత్ నీట్ పరీక్షలో రాణించాడు. 675 మార్కులు సాధించి ఆల్ ఇండియాలో 2,336 ర్యాంకు, ఓబీసీ కేటగిరిలో 679 ర్యాంకు సాధించాడు. జుహిత్ తండ్రి గుర్ల మండలంలోని కెల్ల హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా, తల్లి ఎం.సఫినా హస్సేన్ గరివిడి మండలంలోని కె.పాలవలస పాఠశాలలో పనిచేస్తున్నారు.

ఆలయానికి మినరల్ వాటర్‌ప్లాంట్ అందజేత

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి వాసవీమాత ఆలయానికి విజయనగరం రోటరీక్లబ్ ప్రతినిధులు ఎం.శ్రీనివాసరావు, జి.ఉదయ్, రింకేష్‌శర్మ వాటర్ ప్లాంట్‌ను అందజేశారు. ఈ ప్లాంట్‌ను రోటరీక్లబ్ పూర్వ గవర్నర్ మడిపల్లి రామారావు, క్లబ్ అధ్యక్షుడు కృష్ణగోపాల్ అగర్వాల్, గరివిడి, గుర్ల జెడ్పీటీసీలు వాకాడ శ్రీనివాసరావు,శీర అప్పలనాయుడు గురువారం ప్రారంభించారు. పూర్వ గవర్నర్ రామారావు మాట్లాడుతూ జిల్లాలో 15 ఆలయాలకు వాటర్ ప్లాంటులు అందజేశామని చెప్పారు. జిల్లా ఆర్యవైశ్యసంఘ ఉపాధ్యక్షుడు వి.వి.ఎస్.ఎస్.ఎన్.గుప్త, ప్రాజెక్ట్ చైర్మన్ అమరా సతీష్, సర్పంచ్ ప్రమీలకుమార్, ఎస్ఎంఎస్ పరిశ్రమ డైరెక్టర్ వాకాడ గోపి, బమ్మిడి అప్పలస్వామి, ముల్లు రాంబాబు, రమేష్,సత్యం, ఎస్.వెంకటరాజు, జె.సత్యారావు, డి.జగన్నాథరావు పాల్గొన్నారు.

వ్యక్తికి రిమాండ్

లక్కవరపుకోట: మండలంలోని కోనమసివానిపాలెం గ్రామానికి చెందిన యువకుడు 6 మద్యం సీసాలు తరలిస్తుండగా కొత్తవలస ఈఎస్‌బీ సీఐ రాజేశ్వరి, సిబ్బంది గురువారం అరెస్టు చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఈబి ఎస్ఐ నరేంద్రకుమార్ తెలిపారు.